క్లుప్తంగా

ఐదు కుటుంబాలకు సరకుల వితరణ



నిత్యావసర సరకులు అందిస్తున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు

అగనంపూడి: సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐదు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా బియ్యం, పప్పులు, ఆయిల్, ఇతర వంట సామగ్రిని అందించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు గుదే సుశీలా గజేంద్రరావు, సలహాదారు పట్టా రామ అప్పారావు మాట్లాడుతూ బంధువులు, స్నేహితుల జయంతి, వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా చేయిస్తున్నామన్నారు. అందులో భాగంగా అమరపిని నూకరాజు 3వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారులు అమరపిని గోవిందరావు, కొండలరావు రూ.పదివేలతో ఐదు కుటుంబాలకు సరకులు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

దళిత ఉద్యమ నేత కూర్మాయోహాన్‌కు నివాళి



కూర్మా యోహాన్ భౌతిక కాయం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు (ఇన్‌సెట్) యోహాన్ (ఫైల్)

కూర్మన్నపాలెం: రాష్ట్ర దళిత ఉద్యమ నేత కూర్మా యోహాన్ బుధవారం తుదిశ్వాస విడిచారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆస్పత్రిలో మృతి చెందారు. దీంతో కూర్మన్నపాలెంలోని ఆయన నివాసంలో కూర్మ యోహాన్ భౌతిక కాయానికి మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు తిప్పల దేవన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వీవీఎస్ఎం రాజా, ఉత్తరాంధ్ర గీత సహకులాల యువజన సంఘం అధ్యక్షుడు ఏకుల వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు చెల్లుబోయిన నాయుడు, 86వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దామా సుబ్బారావు, మాటూరి శ్రీనివాసరావు, మొల్లి చిన్నా తదితరులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.

సంక్షేమ పాలనకు ఓటేయండి

- తోడుగా ఉంటా.. అభివృద్ధి చేస్తా
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్



కరపత్రం అందజేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న అమర్‌నాథ్



పెదగంట్యాడలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్

పెదగంట్యాడ: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మంచిని, అందించిన సంక్షేమ పాలనను చూసి ఓటేయాలని గాజువాక నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ గాజువాక నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 75వ వార్డు పరిధి పెదగంట్యాడ, దుర్గవానిపాలెం, సీతానగరం, సిద్ధేశ్వరం ప్రాంతాల్లో బుధవారం ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రచారంలో అమర్‌నాథ్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. హారతులిచ్చి స్వాగతించారు. వైఎస్సార్ సీపీ 75వ వార్డు అధ్యక్షుడు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలను అందజేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనతో పాటు విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. గాజువాక నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం తథ్యం

ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అమర్‌నాథ్ కొనియాడారు. అవినీతికి తావు లేకుండా లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ ఫలాలను అందజేశామన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని, ఎవరెన్ని కుట్రలు చేసినా ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం తథ్యమన్నారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేసి, మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయనకు అండగా ఉందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు మార్టుపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, గొందేశి వెంకటరమణారెడ్డి, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంపాడ అప్పారావు, కొయ్య భారతి, రోజా రాణి, పిట్టా రెడ్డి మొల్లి చిన్న, వంశీకృష్ణ యాదవ్, గొందేశి సుమన్‌రెడ్డి, వెంకటేష్, టీకేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అమర్‌నాథ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

అరుణపతాక రెపరెపలు

ఘనంగా మే డే వేడుకలు

ఉక్కునగరం: పారిశ్రామిక ప్రాంతం గాజువాకలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉక్కుఅడ్మిన్ కూడలి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కవాతు నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నర్సింగరావు, బి.గంగారావు, జె.అయోధ్యరామ్, వై.టి.దాస్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

- యూనియన్ ఆఫ్ స్టీల్ ఎంప్లాయిస్ (యూజ్) ఆధ్వర్యంలో ఉక్కు ట్రైనింగ్ బస్టాప్ వద్ద జెండా ఎగరవేశారు. యూనియన్ నాయకులు పాల్గొన్నారు.
- ఉక్కు విస్తరణ గేటు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు డాక్టర్ బూసి వెంకటరావు పాల్గొని, 8 గంటల పని దినం కోసం జరిగిన పోరాటంలో నేలకొరిగిన అమరులకు నివాళులు అర్పించారు.
- స్టీల్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విస్తరణ కూడలి సమీపంలో జరిగిన వేడుకల్లో యూనియన్ ప్రధాన కార్యదర్శి డి. ఆదినారాయణ, అధ్యక్షులు కె.ఎస్.ఎన్.రావులు జెండా ఆవిష్కరించారు.
- స్టీల్ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యూనియన్ ప్రధానకార్యదర్శి మంత్రి రాజశేఖర్, అధ్యక్షుడర నీరుకొండ రామచంద్రరావు జెండా ఎగరవేశారు.

బీహెచ్ఈఎల్‌లో..

అక్కిరెడ్డిపాలెం: భెల్‌లో సిటూ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సీనియర్ కార్మికుడు ఆర్.జనార్ధనరావు జెండా ఆవిష్కరించారు. కార్మికులు మే డే ప్రతిజ్ఞ చేశారు.

- భెల్ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వై.వి.రమణ జెండా ఆవిష్కరించారు.

పెదగంట్యాడ: వైఎస్సార్ టీయూసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టా రెడ్డి ఆధ్వర్యంలో పెదగంట్యాడ జంక్షన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ యూనియన్ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, మార్టుపూడి పరదేశి, నక్క వెంకటరమణ, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, టీకేటి శ్రీను, పెద్దాడ జగదీష్, సంపంగి ఈశ్వరరావు పాల్గొన్నారు.

- స్టీల్‌ప్లాంట్ హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో పెదగంట్యాడలోని కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షుడు దొమ్మేటి అప్పారావు అరుణపతాకాన్ని ఎగరవేశారు
- సీపీఐ ఆధ్వర్యంలో పెదగంట్యాడలో మే డే వేడుకలు నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు ఏజె స్టాలిన్ జెండా ఆవిష్కరించారు.



ఉక్కు అడ్మిన్ బిల్డింగ్ కూడలి వద్ద కవాతులో పాల్గొన్న సీఐటీయూ కార్యకర్తలు



భెల్‌లో మే డే ప్రతిజ్ఞ చేస్తున్న కార్మికులు



పెదగంట్యాడ జంక్షన్‌లో వైఎస్సార్ టీయూసీ జెండా ఆవిష్కరిస్తున్న అమర్‌నాథ్



మేడే ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఏజె స్టాలిన్

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం

ఉక్కునగరం: 32 మంది బలిదానాలతో ఏర్పడిన ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామని రాష్ట్ర మంత్రి, గాజువాక వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో వైఎస్సార్‌టీయూసీ ఆధ్వర్యంలో ట్రైనింగ్ విభాగం వద్ద నిర్వహించిన మే డే వేడుకల్లో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, గాజువాక అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, యూనియన్ నాయకులు వై.మస్తానప్ప, సాపే బ్రహ్మయ్య, నక్క వెంకటరమణ, పిట్టారెడ్డి, ఎన్నేటి రమణ, మార్టుపూడి పరదేశి తదితరులు పాల్గొన్నారు.



మే డే వేడుకల్లో పాల్గొన్న అమర్‌నాథ్, నాయకులు

చేసిన మంచిని చూసి ఆశీర్వదించండి



సభలో పాలొన్న శిష్టకరణ సంఘాల సభ్యులు



ఆత్మీయ సభలో మాట్లాడుతున్న అమర్‌నాథ్

- శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కృషి
- ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్

గాజువాక : నీతివంతమైన పాలన అందించిన వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని ఆ పార్టీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ కోరారు. గాజువాకలో నిర్వహించిన శిష్టకరణాల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యావంతులు, మేధావులైన శిష్ట కరణాలు ఓటర్లను ప్రభావితం చేయగలరని, ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మిని, గాజువాక నుంచి పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. శిష్ట కరణాలను ఓబీసీ జాబితాలో చేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున తన శక్తిమేరకు కృషి చేయడంతో పాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానన్నారు. అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడం, ప్రజల కనీస అవసరాలను తీర్చడం ఒక బాధ్యతగా తీసుకున్నామన్నారు. అందువల్లే విశాఖ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రతిపక్షం లేనిపోని అవాస్తవాలను ప్రచారం చేస్తోందని.. అయితే, విజ్ఞులైన ప్రజలు వాస్తవాలను గ్రహిస్తున్నారని అన్నారు. మాట తప్పని, మడమ తిప్పని నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నవరత్నాల రూపంలో అమలు చేశారన్నారు. ఆయన అందిస్తున్న సంక్షేమంతో ఆర్థికంగా నిలదొక్కుకుంటూ, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. మరోసారి అవకాశం ఇస్తే విశాఖపట్నాన్ని సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతారన్నారు. తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మంత్రి రాజశేఖర్, రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షుడు ఎస్ఎస్‌కె మహంతి, రాష్ట్ర శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కె.అనూష పట్నాయక్, శిష్ట కరణ సంఘాల నాయకులు ఆరికతోట చంద్రమౌళి, డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, జయంతి ఉమా మహేశ్వరరావు, ఎం.నర్సింహమూర్తి, ఎం.శంకరనారాయణ, ఎస్.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, ఎం.కె.ఎస్.మూర్తి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో సగరులకు గుర్తింపు



సమావేశంలో మాట్లాడుతున్న గుడివాడ అమర్‌నాథ్

అక్కిరెడ్డిపాలెం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో సగర సామాజిక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. 68వ వార్డు మిందిలోని గుడివాడ అప్పన్న కల్యాణ మండపంలో సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్ సగర సామాజిక వర్గానికి చెందిన ఏసురత్నంకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారన్నారు. తన తండ్రి, తాత కుంచుమాంబ కాలనీ ఏర్పాటుకు ఎంతో కృషి చేశారన్నారు. సూర్యవంశానికి చెందిన సామాజిక వర్గం ఇచ్చిన మాట తప్పరని, తన గెలుపునకు సహకరిస్తే సగర సామాజికవర్గ అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. సగర సంఘాల నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలను అమర్‌నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యలను పరిష్కరిస్తే తామంతా వైఎస్సార్‌సీపీకి మద్దతిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రం రాజేష్, టి.చిన్నప్పన్న, ఎం.సన్యాసిరావు, గండికోట రమణ, గుర్రం విజయ్, వెంకట్రావు, కె.లక్ష్మణరావు, జి.అప్పారావు, దుర్గారావు, మొల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

'బడ్జెట్ స్కూల్స్' సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్

గాజువాక : నియోజకవర్గంలోని బడ్జెట్ స్కూల్స్ యాజమాన్యాల సమస్యలను పరిష్కరిస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. గాజువాక పారిశ్రామిక ప్రాంత స్కూల్స్ అసోసియేషన్ (జిప్సా) సభ్యులతో సమావేశమయ్యారు. పాఠశాలల నిర్వహణలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను అసోసియేషన్ నాయకులు వివరించారు. అమర్‌నాథ్ మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్స్‌కు ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. అసోసియేషన్ భవన నిర్మాణానికి సహకరిస్తానన్నారు.జిప్సా అధ్యక్షుడు భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, నియోజకవర్గం అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగా సమ్మర్ క్యాంప్ ప్రారంభం



యోగా కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న బాలబాలికలు

ఉక్కునగరం: స్థానిక సెక్టార్-5 జ్యోతి బాల విహార్‌లో బుధవారం యోగా వేసవి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. బ్లిస్‌ఫుల్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉక్కునగరం యోగా కేంద్రం గురువు కనకరావు, పెదగంట్యాడ యోగా కేంద్రం గురువు ఈశ్వరరావు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పిల్లల్లో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఉన్నతికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచార పర్వం



76వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో నడుపూరులో ప్రచారంలో పాల్గొన్న గుడివాడ అమర్‌నాథ్ మాతృమూర్తి నాగమణి - పెదగంట్యాడ



68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నగర ప్రధాన కార్యదర్శి సంధ్రాన నూకరాజు, వార్డు అధ్యక్షుడు వరదాడ వెంకటరమణ - అక్కిరెడ్డిపాలెం



స్టీల్‌ప్లాంట్ సెక్టార్-1 కాంప్లెక్స్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు సాపే బ్రహ్మయ్య తదితరులు - ఉక్కునగరం



87వ వార్డు కణితి అంబేద్కర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు - కూర్మన్నపాలెం



స్టీల్‌ప్లాంట్ సెక్టార్-4, 5లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న 78వ వార్డు నాయకులు రావాడ శివ, ఎన్.రమేష్‌కుమార్, అమ్మాజీ తదితరులు - ఉక్కునగరం



87వ వార్డు తిరుమల నగర్‌లో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, సీనియర్ నాయకుడు ప్రగడ వేణుబాబు - కూర్మన్నపాలెం

స్టీల్‌ప్లాంట్ సీఎండీకి వినతి



సీఎండీ భట్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిటూ నాయకులు

ఉక్కునగరం: సమస్యలపై స్టీల్ సీఐటీయూ నాయకులు స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్‌కు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఉక్కు పరిపాలన భవనంలో ఆయనను కలిసి ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలని, పూర్తి స్థాయి ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలని, బార్స్ కమిటీ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. దీనిపై సీఎండి మాట్లాడుతూ 7వ తేదీ నాటికి విశాఖ పోర్టుకు రెండు కోల్ నౌకలు చేరుకుంటాయని, ఐరన్ నిల్వలు పెరిగినందున 10వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేస్తామని తెలిపారు. వేతనాలు బుధ, గురువారాల్లో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సీఎండీని కలిసిన వారిలో నాయకులు జె.అయోధ్యరామ్, యు.రామస్వామి,వై.టి.దాస్, శ్రీనివాసరావు తదితరులున్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్‌లోని స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. సేవా సంఘం అధ్యక్షుడు, గురుస్వామి అదపాక వెంకటరమణ మాట్లాడుతూ వేసవి పూర్తికాలం మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తిప్పల నితీష్ రెడ్డి, తిప్పల సతీష్ రెడ్డి, సమటపు అప్పలనాయుడు, మద్ది రామినాయుడు, నాగుల రవికుమార్, అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'కార్మిక శక్తిని తక్కువ అంచనా వేయొద్దు'



దీక్ష శిబిరం వద్ద నినాదాలు చేస్తున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: కార్మిక శక్తిని తక్కువ అంచనా వేయొద్దని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1175వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎల్ఎంఎంఎం, ఎస్‌బీఎం కార్మికులు కూర్చుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని దీక్షా శిబిరం వద్ద ముందుగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.